Converted by Total Image Converter - (no stamps are applied by registered version)

# కోమల్ జీవన్ (T - 159)

నేటి ఆధునిక పోటీ జీవనసరళికి అనుగుణముగ అత్యుత్తమ విద్యావకాశములు, మిక్కిలి ఖర్చుతో కూడి వున్నప్పటికీ మీ పిల్లలకు అందుబాటులోనికి తీసుకు రావలసిన బాధ్యత మీపై వున్నది. ఈ బాధ్యత నెరవేర్చుకునే మార్గంలో వారికోసం ఎంత తొందరగా పెట్టుబడులను సమకూర్చితే అంత మంచిది. అలా చేసినట్లయితే మీ పిల్లలు వారి వారి ప్రయత్నములలో చక్కని నైపుణ్యమును సాధించుట జరిగి **'మాకు ఉత్తమమైన తల్లిదండ్రులు లభించారు'** అని గర్వపడతారు. ఈ అవసరాలను తీర్చు విధముగ ఎల్.ఐ.సి. వారు యిప్పుడు ఒక క్రొత్త బీమా పథకమును ప్రవేశపెట్టినారు. అదే **కోమల్ జీవన్**.

ఈ పథకములో పిల్లలకు 18 సం॥ల వయస్సు దాటిన తరువాత వచ్చే పాలసీ వార్షికదినము నుండి ప్రీమియములు చెల్లించనవసరము లేదు. ఈ పథకములో బీమా రక్షణ లభించుటయే గాక బీమాలో సర్వైవల్ బెనిఫిట్‌లు ఈ క్రింద సూచించిన విధముగా 18, 20, 22, 24 సం॥ల వయస్సు నందు చెల్లించట మౌతుంది. ఇంతేగాక 26వ సం॥ నందు **గ్యారంటీడ్ ఎడిషన్లు** మరియు ఏదేని **లాయల్టీ ఎడిషన్** జమకూడి వున్నచో అది కూడా చెల్లింపబడుతుంది.

**పాలసీ అమలులో ఉన్నట్లయితే బీమా మొత్తము ఈ క్రింది విధంగా దశలవారీగా చెల్లించబడును.**

★ 18 సం॥ వయస్సు నిండిన తరువాత వచ్చే పాలసీ వార్షిక దినమున 20 శాతము చెల్లింపు

★ 20 సం॥ వయస్సు నిండిన తరువాత వచ్చే పాలసీ వార్షిక దినమున 20 శాతము చెల్లింపు

★ 22 సం॥ వయస్సు నిండిన తరువాత వచ్చే పాలసీ వార్షిక దినమున 30 శాతము చెల్లింపు

★ 24 సం॥ వయస్సు నిండిన తరువాత వచ్చే పాలసీ వార్షిక దినమున 30 శాతము చెల్లింపు

## 1. హామీ మొత్తములు (Guaranteed Additions) :

ప్రతి వేయి రూపాయల బీమా మొత్తముపై ప్రతి పాలసీ సంవత్సరాంతమున సాలుకు రు. 75/- చొప్పన జమ చేయబడుతుంది. అనగా లక్ష రూ॥ల పాలసీపై సాలుకు రు. 7500/-లు జమ చేయబడుతుంది.

**ఈ హామీ మొత్తములు**

i) మెచ్యూరిటీనాటికి - అనగా 26వ సం॥ము నిండిన తరువాత పాలసీ వార్షిక దినమున గానీ **లేదా**

ii) 26 సం॥ల లోపల అకాల మరణము సంభవించినచో వెంటనే చెల్లించబడుతుంది. అయితే ఈ విధమైన చెల్లింపులు ఆయా పాలసీలపై బీమా రక్షణ మొదలైన పిమ్మట మాత్రమే వర్తించును.

## 2. డెత్ బెనిఫిట్ :

పాలసీ రక్షణ ప్రారంభమైన తేదీ నుండి కాల పరిమితి ముగియు లోపల దురదృష్టవశాత్తు మరణము సంభవించినట్లయితే దశలవారీగా పొందిన లాభములతో నిమిత్తము లేకుండా బీమా మొత్తము, హామీ మొత్తముతో సహా చెల్లింపబడుతుంది.

ఒకవేళ పట్టాపై బీమా రక్షణ మొదలగు తేదీ నాటికే పట్టాదారుని మరణము సంభవించినచో **ప్రీమియం వైవర్ బెనిఫిట్** మరియు **టరమ్ రైడర్** లకు సంబంధించిన ప్రీమియం భాగం మినహాయించి మిగిలిన ప్రీమియము తిరిగి చెల్లించుట జరుగును.

## 3. లాయల్టీ ఎడిషన్స్ :

పరిపక్వత విషయములో కాల పరిమితి మరియు బీమా మొత్తముపై ఆధారపడి పాలసీ యొక్క **లాయల్టీ ఎడిషన్** చెల్లింపబడును.

బీమా రక్షణ ప్రారంభమైన పిదప సంస్థ అనుభవము మరియు కాలానుగుణంగా ప్రకటించబడిన రేట్లు ఆధారముగా మరణము సంభవించినప్పుడు కూడా **లాయల్టీ ఎడిషన్** చెల్లించబడుటకు అవకాశం ఉంది.

కాని, పాలసీ మెచ్యూరిటీ తేది నాటికి, లేక పట్టాదారుని మరణమునకు ముందుగాని పట్టాదారుడు తన పాలసీని సరెండరు చేసినచో అట్టి పరిస్థితులలో **లాయల్టీ ఎడిషన్** సొమ్ము చెల్లింపబడదు.

## అర్హత

గడచిన జన్మదినము వరకు 10 సం॥ల వయస్సు కల్గిన పిల్లలు ఈ పథకము క్రింద బీమా ప్రతిపాదనకు అర్హులు. సాధారణముగా తండ్రియే ప్రతిపాదించడం జరుగుతుంది. కానీ తల్లి కూడా తన స్వంత రాబడి కల్గియున్నచో ఆమె కూడా ఈ పథకము క్రింద ప్రతిపాదించుటకు అర్హత కలదు. తల్లిదండ్రులిరువురూ జీవించిలేనిచో సంరక్షకుడు ప్రతిపాదించవచ్చును.

ఈ పథకమును పితామహులు, మాతామహులు, సోదరులు, సోదరిల తల్లిదండ్రుల తోబుట్టువులు వంటి దగ్గరి బంధువుల ద్వారా ఏకప్రీమియం పాలసీ రూపంలో బహూకరింపబడవచ్చును. ఇటువంటి సందర్భములో కూడా తండ్రిగాని, తల్లిగాని లేదా సంరక్షకుడు గాని ప్రతిపాదించవలయును.

## ఇతర అంశములు

**ఎ) జీవిత బీమా రక్షణ ప్రారంభము**

ఈ పథకము నందు బీమా రక్షణ పాలసీ ప్రారంభ తేది నుండి రెండు సంవత్సరముల పిదప మరియు ఏడు సం॥ల వయస్సు నిండిన తరువాత పాలసీ వార్షికదినము- ఈ రెండింటిలో యేది తరువాత వచ్చునో అప్పటి నుండి ప్రారంభమగును.

**బి) పాలసీ సంక్రమణ (Vesting)**

బీమా రక్షణ పొందిన వారికి యుక్త వయస్కులైన (18సం॥లు నిండిన) తరువాత పాలసీ వార్షిక దినము నుండి ఆటోమేటిక్‌గా పాలసీ హక్కులు సంక్రమించును. తదనంతరము యెట్టి ప్రీమియం చెల్లించనవసరం లేదు.

**సి) యాక్సిడెంట్ రక్షణ మరియు ఋణ సౌకర్యము**

ఈ పథకము క్రింద ఎలాంటి యాక్సిడెంట్ రక్షణ, శాశ్వత అంగవైకల్య రక్షణ గానీ లేవు. ఎలాంటి ఋణము మంజూరు చేయబడదు.

**డి) ప్రీమియం వైవర్ బెనిఫిట్ (ఐచ్ఛికము)**

ఈ పథకము క్రింద అదనపు ప్రీమియం చెల్లించి ప్రపోజరు ప్రీమియం వైవర్ బెనిఫిట్‌ను పొందవచ్చును. ఆరోగ్యవంతులై 50 సంవత్సరముల లోపు వయస్సుగలవారు

Converted by Total Image Converter - (no stamps are applied by registered version)

మాత్రమే అండర్ రైటింగ్ షరతుల కనుగుణంగా అర్హులగుదురు.

**ఇ) కుటుంబ ప్రయోజనము** (Term Rider Benefit)

ఈ పథకము క్రింద ప్రపోజరు బీమా మొత్తంలో 20 శాతము వరకు గరిష్ఠంగా ఒక లక్ష రూ॥ల వరకు ఐచ్ఛిక బీమా రక్షణ పొంద వచ్చును. దానికొరకై అతడు అదనంగా ప్రీమియం చెల్లించ వలసి యుంటుంది. బిడ్డకు 18 సం॥ల వయస్సు నిండు లోపలవచ్చు పాలసీ వార్షిక దినమునకు ముందే ప్రపోజరు మరణించి నట్లయితే యిట్టి ప్రయోజనము లభించును. ఆరోగ్యవంతులై 50 సం॥లకు లోబడినవారు అండర్ రైటింగ్ షరతుల కనుగుణంగా అర్హులగుదురు.

### ప్రీమియం చెల్లింపు విధానపు 'రిబేటు'

సంవత్సరానికి ఒకసారి : టేబ్యులర్ ప్రీమియంలో 2 శాతము
6 నెలలకు ఒకసారి : టేబ్యులర్ ప్రీమియంలో 1 శాతము
3 నెలలకు ఒకసారి : ఏమీ లేదు

### పెద్ద బీమా మొత్తములపై 'రిబేటు'

రు. 2 లక్షలు, మరియు ఆపై : రు. 1/- ప్రతి వేయికి

### వయో నిర్ధారణ మరియు వైద్య పరీక్ష

5 సం॥ల పైబడిన పిల్లలకు పాఠశాల రికార్డుల నుండి 5 సం॥ల లోపు వయస్సు కలవారికి మున్సిపల్ రికార్డుల నుండి తీసుకొన్న వయస్సు ధృవపత్రములు అంగీకరించ బడును. ఎటువంటి వైద్య పరీక్ష అవసరం లేదు.

### ఉదాహరణ (రు. లక్ష బీమా మొత్తము గల పాలసీకి)

| పాలసీ తీసుకున్నప్పుడు వయస్సు | 18 సం॥ల వరకు సాలుకు చెల్లించవలసిన ప్రీమియంలు (రూ॥లు) | సింగిల్ ప్రీమియంలు (రూ॥లు) |
|---|---|---|
| 0 | 7,281-00 | 73,980-00 |
| 5 | 10,226-00 | 86,655-00 |
| 10 | 16,239-00 | 1,00,360-00 |

పై ప్రీమియములందు ఐచ్ఛిక ప్రీమియం వైవర్ బెనిఫిట్ మరియు టరమ్ రైడర్ బెనిఫిట్ ప్రీమియములు పరిగణనలోనికి తీసుకొనలేదు.

### హామీ మొత్తము

| పాలసీ తీసుకొన్నపుడు వయస్సు | పరిపక్వత సమయంలో చెల్లించబడు హామీ మొత్తం |
|---|---|
| 0 | 1,95,000/- |
| 5 | 1,57,500/- |
| 10 | 1,20,000/- |

### SINGLE / ANNUAL PREMIUM RATES FOR Rs. 1,000/- S.A. (Table No. 159)

| Age (LBD) | Single Premium | Annual Premium (Prem. Paying Term 18 - Age at entry) |
|---|---|---|
| 0 | 739-80 | 74-30 |
| 1 | 764-15 | 79-25 |
| 2 | 789-05 | 84-80 |
| 3 | 814-40 | 91-05 |
| 4 | 840-25 | 96-45 |
| 5 | 866-55 | 104-35 |
| 6 | 893-20 | 113-50 |
| 7 | 920-20 | 124-30 |
| 8 | 947-45 | 137-15 |
| 9 | 975-45 | 147-20 |
| 10 | 1003-60 | 165-70 |

### నిబంధనలు

**ప్రారంభ తేదీ నాటికి**

కనిష్ఠ వయస్సు : '0' సం॥లు (పుట్టుక దినము నుండి)
గరిష్ఠ వయస్సు : 10 సం॥లు (గడచిన జన్మదినానికి)
మెచ్యూరిటీ వయస్సు : 26 సం॥లు (గడచిన జన్మదినానికి)
ప్రీమియము చెల్లించు విధానము : సింగిల్ ప్రీమియం/ 1 సం॥/అర్ధ సం॥/ 3 నెలలు /నెల వారి / SSS
కనిష్ఠ బీమా మొత్తము : రు. 1,00,000/-
గరిష్ఠ బీమా మొత్తము : రు. 25,00,000/-
(ఈ పథకమునందు పాలసీరు. 25,000 గుణిజాలలో మాత్రమే ఇవ్వబడును)

ఇది పూర్తి వివరములు తెలుపు ప్రాస్పెక్టస్ వంటిది కాదు. ఇది ఈ పథకమునకు సంబంధించిన ముఖ్య వివరముల సంక్షిప్త సమాచారం మాత్రమే. పూర్తి వివరములకు మరియు నిబంధనలకు మీ సమీపములోని ఏజంటు / డెవలప్‌మెంటు ఆఫీసరు లేక బ్రాంచి ఆఫీసును సంప్రదించండి.

Insurance is the subject matter of solicitation

తేజశ్రీ, మచిలీపట్నం. ఫోన్ : 222777, 227777

(For Private Circulation only)

# "ఉత్తమ తల్లిదండ్రులు"

ఇలా అనిపించుకోవడం మీ ప్రేమకు
మరొక చక్కని తార్కాణం



# కోమల్ జీవన్

**చిల్డ్రన్స్ మనీ బేక్ పాలసీ**

**ఉజ్వలమైన భవితకు ఉత్తమమైన బహుమతి**

**లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా**

**మచిలీపట్నం డివిజన్**